www.prajapakasham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి


శనివారం | 20 | సెప్టెంబర్ | 2025

పేజీలు : 7


## మావోయిస్టుల్లో భిన్నాభిప్రాయాలా..!?

-అభయ్ లేఖను ఖండించిన జగన్


మెయిన్‌లో..


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ (బీకే ఏఎస్ఆర్)

# దాడులకు దొరకని అవినీతి





(ఫైల్)

### -ఏసిబికి పట్టిస్తున్న చిన్న మొత్తాలు
### -బయటపడని అవినీతి తిమింగలాలు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** అవినీతి నిరోధక శాఖ వరుస దాడుల తర్వాత అవినీతి అధికారుల బాగోతం ఒక్కొక్కటిగా బయటపడుతూ శ్రీకృష్ణ జన్మస్థానానికి అవినీతి అధికారులు చేరుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏసిబి దాడులకు సంబంధించి రూ. 50 వేల లోపు లంచం తీసుకుంటున్న వారే ఎక్కువగా దొరుకుతున్నారు. వీటిలో కూడా రూ. 10వేల నుంచిరూ. 15వేల లంచం ఇచ్చేవారు మాత్రమే ఏసిబిని ఆశ్రయిస్తున్నారు. ఈ చిన్నమొత్తాలే లంచంగా తీసుకుంటున్నారా ఇటు వంటి వారే పట్టుబడుతున్నారా అంటే అది ఆవాస్తవం. లక్షల్లో డబ్బు వివిధ పనుల నిమిత్తం చేతులు మారుతుంది. సామాన్యులు ఒక చిన్న పని కోసం వచ్చి తిరిగి తిరిగి వేసారి కడుపుమండి ఏసిబి అధికారులను ఆశ్రయిస్తున్నారు. కానీ నిత్యం అధికారులతో సంబంధాలు కలిగి తమ పనులు నెరవేర్చుకునేందుకు లక్షల్లో ముట్టజేప్పేవారు మాత్రం ఏసిబికి అందుబాటులోకి రావడం లేదు. రాష్ట్రం మొత్తం మీద లక్షల్లో పట్టుబడిన ఘటన ఒకట్రెండుకు మించి లేవు. ఏసిబి పరిస్థితి కూడా పెద్ద తిమింగలాలు, పెద్ద పెద్ద చేపలు వదిలి పరిక పిక్కలను వలవేసి పట్టినట్లు ఉంది. ఇటీవల కాలంలో ప్రధానమైన రెండు మూడు శాఖల్లో అవినీతి తారాస్థాయికి చేరింది.కాసులు లేకుండా మండల కార్యాలయాల్లో ఫైళ్లు కదలడం లేదు. ఇది వాస్తవం. అంతెందుకు భూ రిజిస్ట్రేషన్లను ఇప్పుడు రెవెన్యూ

మిగతా 2లో..

# గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యం

### -పల్లెలు అభివృద్ధి చెందితేనే సమాజాభివృద్ధి
### -కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని
### -రూ.1.48కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం




**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** రహదారుల సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ముందస్తు ప్రణాళికతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నామని, నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా అభివృద్ధి జరుగుతున్న పనుల దృశ్యాలు దర్శనమిస్తాయని కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని బంగారుచెలక, లక్ష్మీపురం, మైలారం, రేగళ్ల, గట్టుమల్ల గ్రామపంచాయితీల పరిధిలో రూ.1.48కోట్ల డిఎంఎఫ్టి, ఎన్ఆర్ఈజిఎస్, ఎస్సిపి నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, పూర్తయిన పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ...

మిగతా 2లో..

## పెరిగిన కమ్యూనిస్టుల అవసరాలకు అనుగుణంగా

# కార్యాచరణ




### -బిజెపితో ఎప్పటికైనా ప్రమాదమే
### -సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం

**ప్రజాపక్షం/ ఖమ్మం :** దేశంలో రోజు రోజుకు కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని, పెరిగిన అవసరాలకు అనుగుణంగా జాతీయ మహాసభల్లో కార్యాచరణ రూపొందించనున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. పార్టీ విస్తరణ, సైద్ధాంతిక అవగాహన, ప్రజా పోరాటాలే ఎజెండాగా మహాసభలు జరగనున్నాయన్నారు. శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో హేమంతరావు

మిగతా 2లో..

## సీతారామ పెండింగ్ భూ సేకరణ

# పూర్తి చేయండి




### -డిస్ట్రిబ్యూషన్ కాలువ భూ సర్వే పూర్తి చేయాలి
### -సీతారామ పనుల పురోగతి, పెండింగ్ భూ సేకరణపై కలెక్టర్ సమీక్ష

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం జిల్లాలో యుద్ధ ప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులను, పెండింగ్ భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల పథకంపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నీటిపారుదల శాఖ ఎస్ఈ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏడు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించే ముఖ్యమైన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు భూసేకరణ, అటవీ సమస్యల వల్ల వేగంగా జరగడం లేదన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యం కావడానికి గల ముఖ్యమైన కారణాలపై దృష్టిపెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణకు

మిగతా 2లో..

# పెరిగిన కమ్యూనిస్టుల అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ సిపిఐ 25వ జాతీయ మహాసభలు ఈనెల 21 నుంచి 25 వరకు ఛండిఘర్‌లో జరగనున్నాయన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో వివిధ ప్రాంతాల్లో పార్టీ పరిస్థితులు, విస్తరణపై దృష్టి సారించాలని ఎజెండా రూపొందించడం జరిగిందన్నారు. యువతరానికి కమ్యూనిస్టు సిద్దాంతం పట్ల అవగాహన కలిగించేందుకు విస్తృతంగా సైద్ధాంతిక ప్రచారాన్ని నిర్వహించాలని దీనితో పాటే భారతదేశంలోని రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను కూడా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని సిపిఐ భావిస్తుందని ఆయన తెలిపారు. 21వ తేదీన మొహలీలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభతో సమావేశాలు ప్రారంభం కానున్నాయన్నారు. బిజెపితో దేశానికి ఎప్పటికైనా ప్రమాదమేనని ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించిందని, ప్రభుత్వ రంగాన్ని సైతం ప్రైవేటీకరిస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తుందన్నారు. ముఖ్యంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తే సంపద కొద్ది మంది చేతుల్లో పొగుపడుతుందని ఇది భవిష్యత్తులో దేశంలో అశాంతికి దారి తీస్తుందని హేమంతరావు తెలిపారు. ప్రజా పోరాటాలు మాత్రమే ప్రజా సమస్యలను పరిష్కరించగలవని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా ప్రతినిధి వర్గం శనివారం సాయంత్రానికి మొహలీ చేరుకుంటుందని ఈ జిల్లా నుంచి ఎనిమిది మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. యర్రాబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయండి

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి చెల్లింపులు ఉప ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో సకాలంలో పూర్తి చేస్తామన్నారు. యాతాలకుంట ద్వారా జనవరి నాటికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని దీనికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. యాతాలకుంట వద్ద పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి నియోజక వర్గానికి గోదావరి జలాలు చేరుతాయన్నారు. సీతారామ పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లా నుంచి 507 ఎకరాల అటవీ భూమికి బదులుగా ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 13 పరిధిలో చేపట్టనున్న 10 కిలో మీటర్ల కాలువ నిర్మాణానికి అవసరమైన 167 ఎకరాల పట్టా భూముల అవార్డు పాస్ చేసి భూ బదలాయింపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్యాకేజీ 14 పరిధిలో పబ్లిక్ నోటిఫికేషన్ దశలో ఉన్న వాటికి మూడు నెలల్లో అవార్డు పాస్ చేయాలని, ఆరు ఎకరాల భూ సేకరణ వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ప్యాకేజీ 16 పెండింగ్ భూ సేకరణ వారం రోజుల్లో పూర్తి కావాలన్నారు. ఖమ్మం జిల్లాలో డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలు ఫైనల్ చేయాలన్నారు. సర్వే పనుల నిమిత్తం సర్వేయర్లను డిప్యూటేషన్ పై తీసుకు రావాలని, అదనపు బృందాలు ఏర్పాటు చేసి సర్వేను 20 రోజుల్లో పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎస్ఈ ఎం.వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు, నీటిపారుదల, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వారంలో పిఎంఎవై సర్వే పూర్తి చేయాలి

## -కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం జిల్లాలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే ప్రక్రియ వారం రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ప్రధానమంత్రి గ్రామీణ్ ఆవాస్ యోజన సర్వేపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సర్వేలో భాగంగా ఖమ్మం జిల్లాలో 571 గ్రామాల్లో ఇప్పటి వరకు 69 శాతం (30.434) మేరకు సర్వే పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 13,663 ఇండ్ల సర్వే ప్రక్రియ మరో వారం రోజుల్లో 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వే పూర్తి చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరవుతాయన్నారు. దీనితో మరిన్ని ఇండ్ల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవచ్చున్నారు. గ్రామ పాలన అధికారులు విధులలో చేరిన నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పర్యవేక్షణ చేసి త్వరితగతిన పూర్తికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివోలు, ఎంపివోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 28 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ

## -బోధకులు, ఆయాల నియమాకానికి నోటిఫికేషన్



ప్రజాపక్షం/ ఖమ్మం : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ, ప్రాథమిక తరగతులు (ప్రీ ప్రైమరీ) నిర్వహణకు ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే. అందులో భాగంగా ఖమ్మంజిల్లాలో 28 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను అందించనున్నారు. ఆర్డివో పరిధిలోని బోనకల్ మండలం కలకోట, చింకాని మండలం చింతకాని, కామేపల్లి మండలం కామేపల్లి, ఖమ్మం అర్బన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కూచవల్లాల్, ఎంపిపిఎస్ అల్లిపురం, ప్రభుత్వ పిఎస్ ఎన్ఎస్‌సి ఖమ్మం, కొణిజర్ల మండలంలోని చిన్నమునగాల పిఎస్, ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం, నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం, రఘునాథపాలెం మండలంలోని మంగ్యాతండా, జాన్‌బాద్ తండా, పాటివారి గూడెం, పడమటితండా, సింగరేణి మండలంలో ఎంపిపిఎస్ కారేపల్లి, తిరుమలాయపాలెం మండలంలోని ఎంపిపిఎస్ పిండిప్రోలు, తిరుమలాయపాలెం, కస్నాతండా, గోపాలపురం, తాళ్లచెరువు, రమణ తండా, ఏన్కూరు మండలంలోని ఎంపిపిఎస్ పిఎల్ పేట, ఇమామ్ నగర్, పెనుబల్లి మండలంలోని ఎంపియుపిఎస్ మందాలపాడు, ఎంపిపిఎస్ సూర్యబంజర తండా, రామచందర్‌రావు బంజర, సత్తుపల్లి మండలంలోని ఎంపియుపిఎస్ చెరుకుపల్లి, తల్లాడ మండలంలోని ఎంపిపిఎస్ ముద్దునూరు, వెంకట్రాములు తండా మొదలగు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టనున్నారు. అయితే ఈ పాఠశాలల్లో పని చేసేందుకు బోధకులు, ఆయాల నియమాకం కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఖమ్మం ఆర్డివో పరిధిలో వారు 26వ తేదీ ఉదయం నుండి సంబంధిత పత్రాలతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. 18 నుండి 44 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి కనీసం ఏడవ తరగతి ఆయాలకు, ఇంటర్మీడియట్ ఆపై బోధకులకు విద్యార్హత ఉండాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కల్లూరు ఆర్డివో పరిధిలోని వారికి కల్లూరు సబ్ కలెక్టర్ ఆఫీస్‌లోనూ ఇంటర్వ్యూలు జరగనున్నాయి.

# దాడులకు దొరకని అవినీతి

(మొదటిపేజీ తరువాయి)

అధికారులకు అప్పగించారు. కంప్యూటర్ సెంటర్లలో లంచాలు లేకుండా ఏ మండలంలో ఏ రైతు పొలం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు ఒక్కరికైనా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూపాయి లంచం లేకుండా రిజిస్ట్రేషన్ జరిగిందా అంటే జరగలేదన్న సమాధానమే వస్తుంది. ఏసిబి దాడులను దృష్టిలో ఉంచుకుని చాలా మంది అధికారులు లంచం తీసుకున్నా దొరక్కుండా ఉండేందుకు పలు మార్గాలను ఎంచుకుంటున్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి మాత్రం డాక్యుమెంటరీ రైటర్లే ప్రధాన భూమిక పోషిస్తున్నారు. అధికారుల ఇండ్లకు వారే డబ్బులు చేరవేస్తున్నారన్న ప్రచారం జరుగుతుంది. మిగిలిన శాఖల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఏసిబి అధికారులకు సమాచారం ఇస్తేనే దాడులకు ఉపక్రమిస్తుంది. సమాచారం ఇవ్వకుండా లంచాలు ఇచ్చే వారి సంఖ్య కొకొల్లలు. ఉన్నతాధికారులు ఆయా కార్యాలయాల్లో జరిగే అవినీతిపై దృష్టి సారించాల్సి ఉంది.

# గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

లక్ష్మీదేవిపల్లి, పాల్వంచ మండలాల పరిధిలోని రేగకరకవాగు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగుకు రూ.10కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ రోడ్డు పూర్తయితే రావణసమస్యకు పరిస్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామాల అనుసంధాన రోడ్లు, అంతర్గత రహదారులు, ప్రధాన రహదారులు పటిష్టంగా నిర్మిస్తామని, భవిష్యత్తులు రావణసమస్యలు లేకుండా పరిస్కారం చూపెడతామన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి సాదిస్తుందని, ప్రతి గ్రామంలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు అనతి కాలంలోనే సమకూరుస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, నాయకులు దారా శ్రీను, కంటెం సత్యనారాయణ, జోగా రామయ్య, నూనావత్ గోవిందు, కోడి లింగయ్య, పరుపర్తి రాజు, జోగా రాజబాబు, రమేష్, సర్వాన్, శాపావత్ రవి, జర్పుల ఉపేందర్, మాడెం ప్రసాద్, రాంబాబు, లక్ష్మీనారాయణ, ముత్తయ్య, మోహన్, ఎంపిడివో అంకుబాబు, ఆర్ఐ ప్రవీణ్, అధికారులు రవి, వీరన్న, మహాలక్ష్మి, శివలాల్, మెస్సు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ ఎస్సై రఫీకి ఘనసన్మానం



ప్రజాపక్షం/ఏన్కూరు : స్థానిక పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ ఖమ్మం బదిలీపై వెళ్లిన ఎస్సై ఉఫాతుల్ రఫీకు శుక్రవారం స్థానిక మసీదులో ముస్లిం మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఏన్కూర్ లో పని చేసి ఆయన ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. మునుముందు ఉన్నత స్థానాలను అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోమసీద్ ఇమామ్, ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు, నన్నేఖాన్, గౌరు ఖాన్, సయ్యద్ పాషా, శంషుద్దీన్, సైదా, షరీఫ్, అఫ్జల్,పాషా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీ



ప్రజాపక్షం/చంద్రుగొండ: భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవ కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండలం మహిళా చర్చ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో విద్యార్ధినీ, విద్యార్థులు ఆత్మ నిర్భర భారత్, ఆపరేషన్ సింధూర్ అంశాల మీద చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. తర్వాత విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు నల్లమోతు రఘుపతిరావు, సేవాపక్షం మహిళా మోర్చా మండల కన్వీనర్ గుగులోత్ జ్యోతి నాయక్, జిల్లా కోకన్వీనర్ భోగి కృష్ణ, మండల ఉపాధ్యక్షులు కుక్కడపు రామారావు, ప్రధాన కార్యదర్శులు గుగులోతు రాంబాబు నాయక్, భూక్యా రాంపండు, కోశాధికారి జంగా సత్యనారాయణరెడ్డి, కార్యదర్శులు చిన్నం సురేష్, రసపుత్ర వందనం, మరకాల రవీందర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ ఆసుపత్రులను తనిఖీ చేయండి




**-తనిఖీ కోసం ఆరు బృందాల ఏర్పాటు**
**-ఆరోగ్యశ్రీ ఆసుపత్రులపై అదనపు కలెక్టర్ సమీక్ష**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులను సెప్టెంబర్ 26 లోగా తనిఖీ చేసి రిపోర్టు సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసేందుకు డిసిపివో, డివైఎస్‌వో, డిడబ్ల్యూవో, ఏడి అగ్రికల్చర్ ఆధ్వర్యంలో నాలుగు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో వైద్య శాఖకు సంబంధించిన ప్రోగ్రాం అధికారులు, సీనియర్ అసిస్టెంట్, ఇతర వైద్య సిబ్బంది ఉంటారని తెలిపారు. ప్రతి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రి భవన ప్లాన్, ఆక్యూపెన్సీ సర్టిఫికెట్, ట్రేడ్ లైసెన్స్, అగ్నిమాపక శాఖ ఎన్‌వోసి, బ్లడ్ బ్యాంక్ లైసెన్స్, ఆసుపత్రి భవనం ఎత్తు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సర్టిఫికెట్, బయో మెడికల్ వెస్టేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఏపిఎంసిఈ, ఫార్మసీ లైసెన్స్, అంబులెన్స్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పిసిపిఎన్‌డిటి యాక్ట్ వంటి అన్ని పత్రాలను పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న ఇన్‌ఫ్రా, ఎక్యూప్‌మెంట్, స్టాఫ్ వివరాలు, రాత్రిపూట వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, డ్రైనేజీ వ్యవస్థ వంటి అన్ని అంశాలను పరిశీలించాలన్నారు. ఆసుపత్రి స్పెషాలిటీ కోడ్ ప్రకారం ఎక్యూప్‌మెంట్ ఉందో లేదో పరిశీలించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రులను పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అవసరమైన అన్ని రకాల డాక్యుమెంట్లను తీసుకురావాలన్నారు. ఆసుపత్రులను తనిఖీ చేసి సమగ్ర వివరాలను పరిశీలించాలన్నారు. తనిఖీ సమయంలో గుర్తించిన మేజర్, మైనర్ పొరపాట్లకు సంబంధించి సంపూర్ణ వివరాలు రిపోర్టులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి. కళావతి బాయి, డివైఎస్‌వో సునీల్‌రెడ్డి, డిడబ్ల్యూవో కె. రాంగోపాల్‌రెడ్డి, సిడిపివో విష్ణువందన, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక విద్యుత్ బిల్లులను రద్దు చేయాలి

**-సిపిఐ డిమాండ్**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం మల్లెమడుగు పరిధిలో గల డబుల్‌బెడ్‌రూంలో నివాసం ఉంటున్న వారికి కరెంటు వాడినా వాడకపోయినా వేల రూపాయల కరెంటు బిల్లులు వస్తున్నాయని వాటిని రద్దు చేయాలని సిపిఐ నగర కార్యదర్శి షేక్ జానిమియా డిమాండ్ చేశారు. శుక్రవారం మామిళ్లగూడెంలోని విద్యుత్ శాఖ ఎస్‌ఈ కార్యాలయం ఎదుట సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా జానిమియా మాట్లాడుతూ పేదలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్లు అవకాశం కల్పించిన ఇక్కడ ఒక్కో ఇంటికి రూ. 4వేల నుంచి రూ. 5వేల వరకు బిల్లులు వస్తున్నాయని ఆయన తెలిపారు. డబుల్‌బెడ్‌రూంలో నివసించే వారంతా పేదలేనని విద్యుత్ అధికారులు దీనిని పరిశీలించాలని ఆయన కోరారు.అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ శాఖాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్, బోడా వీరన్న, ఎండి జాకీర్, పిట్ల కృష్ణమూర్తి, పట్టణ నాయకులు సతీష్‌రెడ్డి, ఉపేందర్, మాలకొండయ్య, రవి, యాకూబ్, బాషా, పర్వీన్, తులసి, పూజిత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్వహణలో రాజకీయ జోక్యం తగదు

**-భక్తుల విశ్వాసాన్ని కాపాడాలి**
**-ఏబిఏపి రాష్ట్ర అధ్యక్షులు పుల్లం రాజు**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామి వారి నిత్య కైంకర్యాలు, ఆచార వ్యవహారాల్లో రాజకీయ జోక్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ (ఏబిఏపి) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లం రాజు శుక్రవారం తెలిపారు. అయ్యప్ప స్వామిపై భక్తుల విశ్వాసాన్ని రాజకీయాలతో ముడిపెట్టవద్దన్నారు. 2018 సంవత్సరంలో సుప్రీం కోర్టు తీర్పు తర్వాత సంబంధిత కార్యకలాపాలన్ని అనవసర రాజకీయ జోక్యంతో కొనసాగుతున్నాయన్నారు. కేరళ ప్రభుత్వం ట్రావెన్‌కోర్ ట్రస్టు బోర్డు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 శనివారం శబరిమల పంబ వద్ద నిర్వహించనున్న అగోల అయ్యప్ప సంగమాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ట్రావెన్‌కోర్ ట్రస్టు బోర్డు 75వ వార్షికోత్సవ వేడుకల విజయవంతానికి ఏబిఏపి కృషి చేస్తుందన్నారు. శబరిమల అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు ట్రావెన్ కోర్ బోర్డు, ఆధ్యాత్మిక సేవా సంస్థలు, ట్రస్టు వాటాదారులతో చర్చించి నిర్ణయించాలన్నారు. ప్రభుత్వం, దేవస్థానం బోర్డు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోరాదన్నారు. ట్రావెన్‌కోర్ బోర్డ్ ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించడానికి వెయ్యి మందితో కమిటీ ఏర్పాటు చేశారని, ప్రపంచ వ్యాప్తంగా మూడువేల మంది డెలిగేట్స్ హాజరవుతారన్నారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు అందిన ఆహ్వానంతో సమావేశానికి హాజరు కానున్నట్లు పుల్లంరాజు తెలిపారు. ఈ సమావేశంలో శబరిమల ఆచార వ్యవహారాలకు భంగం వాటిల్లకుండా సరైన నిర్ణయాలు తీసుకోనుటకు వేదిక కావాలని ఆకాంక్షించారు.

# విద్యార్థికి ఆర్థిక చేయూత నందించిన ఎస్‌బిఐటి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రోడ్డు ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన తమ కళాశాల విద్యార్థికి ఎస్‌బిఐటి కళాశాల యాజమాన్యం ఆర్థిక చేయూతనందించింది. గత మే నెలలో వరంగల్ క్రాస్ రోడ్డు నందు జరిగిన ప్రమాదంలో ఎస్‌బిఐటి కళాశాల విద్యార్థి ఈ. వీరభద్ర సుజిత్ తండ్రి శంకర్ రావు మృతి చెందారు. విద్యార్థి చదువుకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా నేషనల్ ఇన్సూరెన్స్ ద్వారా రెండు లక్షల రూపాయల చెక్కును శుక్రవారం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ వీరభద్ర సుజిత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గుండాల కృష్ణ మాట్లాడుతూ సుజిత్‌కు కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడు తోడుగా ఉంటుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని తెలిపారు. అర్థంతరంగా విద్యకు ఆటంకం కలుగకూడదనే సదుద్దేశంతో నేషనల్ ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని నెలకొల్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు పాల్గొన్నారు.

# పార్కును సందర్శించిన కమిషనర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 54వ డివిజన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న పార్కును శుక్రవారం ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సందర్శించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వాసులు ఆరోగ్యకరమైన వాతావరణంలో నడక సాధనకు అనువుగా పార్కులో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఇంటర్ కనెక్టెడ్ ఫాత్‌వే, పార్కును సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. పచ్చదనం పెంపొందించి ఆహ్లాదకరంగా ఉండేలా మొక్కలు నాటి సంరక్షించాలన్నరు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. పార్కులో ఎక్కడ వర్షపునీరు నిల్వ ఉండకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఖానాపురంలో నిర్మాణంలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని కమిషనర్ సందర్శించారు. పనులను పరిశీలించి కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు చేశారు. ప్రజలకు వైద్య సేవలను అందించేందుకు త్వరితగతిన భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. నగర ప్రజల సౌకర్యార్థం పార్కులు, ఆరోగ్య కేంద్రాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు.

# 20వ డివిజన్‌లో స్వచ్ఛత హీ సేవ




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 20వ డివిజన్‌లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని హార్వెస్ట్ స్కూల్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. రహదారులను శుభ్రం చేశారు.పొదలను తొలగించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరారు. అనంతరం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఖానాపురం ప్రగతి స్కూల్‌లో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. తడి పొడి చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే శుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన పర్యావరణాన్ని అందించేందుకు దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

# కండక్టర్, డ్రైవర్లకు పదోన్నతులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం రీజియన్ పరిధిలోని కండక్టర్లు, డ్రైవర్లు, శ్రామికులకు పదోన్నతులు కల్పించినట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ తెలిపారు. రీజినల్ మేనేజర్‌గా సరిరామ్ బాధ్యతలు తీసుకున్న ఏడాది కాలంలోనే రెండవ సారి పదోన్నతులు, బదిలీలు చేపట్టారు. పదోన్నతుల్లో భాగంగా 14 మంది శ్రామికులకు హెల్పర్స్‌గా, 14 మంది మెకానిక్స్, ఆర్టిజన్స్‌కు గ్రేడ్ 1 మెకానిక్స్‌గా పదోన్నతి, 14 మంది కండక్టర్లు, డ్రైవర్లకు ఏడిసిలుగా పదోన్నతి, ఐదుగురు ఏడిసిలకు టిఐ3గా పదోన్నతి, 11 మంది ఏడిసిలకు కోరుకున్న డిపోలకు బదిలీ, ఆరుగురు టిఐ3లకు వారు కోరుకున్న డిపోలకు బదిలీ చేశారు. ఉద్యోగుల సంక్షేమానికి, పదోన్నతులకు కృషి చేస్తున్న రీజినల్ మేనేజర్ సరిరామ్‌కు ఆర్టిసి ఉద్యోగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా రీజినల్ మేనేజర్ సరిరామ్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మహాలక్ష్మి లకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ ఎల్‌వోసిని అందజేసిన ఎంపి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రెండు లక్షల రూపాయల ఎల్‌వోసి మంజూరు పత్రాన్ని ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి శుక్రవారం బాధితుని కుటుంబానికి అందజేశారు. తిరుమలాయపాలెం మండలానికి చెందిన కొమ్ము ముత్తయ్య కుమార్తె ఆదిత్యనందనకు నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స కోసం ఎంపి రఘురాంరెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు లక్షల రూపాయల ఎల్‌వోసి చెక్కు మంజూరైంది. హైదరాబాద్ లోని ఎంపి నివాసం వద్ద బాధిత కుటుంబానికి ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి అందజేశారు. ఇటీవల బాలిక తల్లిదండ్రులు ఎంపిని కలిసి ఆదిత్య నందనకు క్రానియల్ రీ మోడలింగ్ ఆపరేషన్ చేయాల్సి ఉందని ఆర్థిక తోడ్పాటునందించాలని కోరారు. ఈ సందర్బంగా ఎంపి మాట్లాడుతూ మెదుడు ఎదుగుదలకు అనుకూలంగా తల ఆటు ఇటు మార్పు కోసం జరిగే ఈ శస్త్ర చికిత్స విజయవంతం కావాలని, ఆదిత్యనందన పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## పరిశోధన కేంద్రంగా పగిడేరు..!

### ఊరంతా వేడి నీళ్లే.. జియో థర్మల్ కేంద్రంగా విద్యుత్ ఉత్పత్తి




**ప్రజాపక్షం/మణుగూరు:** సాధారణంగా బోరుబావుల నుంచి మంచి నీళ్లు లేదా ఉప్పు నీళ్లు వస్తుంటాయి. కానీ, మణుగూరు మండలంలోని పగిడేరు గ్రామంలో మాత్రం సెగలు కక్కే వేడి నీళ్లు ఉబికి వస్తాయి. ఈ అరుదైన భూతాప జలాల వల్ల ఆ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. దాదాపు 3500 జనాభా ఉన్న ఈ గ్రామం ఇప్పుడు వ్యవసాయం, విద్యుత్ ఉత్పత్తి రంగంలో పరిశోధనా కేంద్రంగా మారింది. పగిడేరు గ్రామంలో పొలాల వద్ద, ఊరి పొలిమేరల్లో వేసిన బోరుబావుల నుంచి ఎలాంటి మోటార్లు లేకుండానే వేడి నీళ్లు నిరంతరాయంగా బయటకు వస్తుంటాయి. ఈ నీళ్ల ఉష్ణోగ్రత దాదాపు 80 డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. రైతులు ఈ నీటిని నేరుగా పంటలకు ఉపయోగించకుండా మొదట వాటిని మడులలో నిల్వ ఉంచి, ఆ తర్వాత వ్యవసాయానికి వాడుకుంటారు. ఒకప్పుడు నీటి కొరతతో ఇబ్బంది పడిన ఈ గ్రామంలో ఇప్పుడు ఈ భూతాప జలాల వల్ల ఏటా దాదాపు వంద ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నారు. వేసవిలో కూడా నిరంతరాయంగా నీళ్లు లభిస్తుండటంతో రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భూమి లోపల వేడి జలాల సింగరేణి జియో థర్మల్ ప్రాజెక్టును ప్రారంభించింది. మారుమూల పగిడి గ్రామం నేడు విద్యుత్ ఉత్పత్తి తో పాటు ప్రయోగాల కేంద్రంగా మారింది.

## గిరిజన ప్రైమరీ స్కూల్‌కు ఫర్నిచర్ వితరణ




**ప్రజాపక్షం/మణుగూరు:** ఎస్ఎంఎస్ లిమిటెడ్ కంపెనీ యజమాన్యం వారు కంపెనీ తరఫున శుక్రవారం సీఎస్ ఆర్ కార్యక్రమం నిమిత్తం శుక్రవారం మండల పరిధిలోని విప్పల సింగారం గిరిజన ప్రైమరీ స్కూల్ ఆవరణలో స్కూల్ ఫర్నిచర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బుగ్గ, ఖమ్మం తొగు, విప్పల సింగారం గిరిజన ప్రాథమిక పాఠశాలలు, కెయు స్కూల్‌లలో ఫర్నిచర్ పంపిణీ చేశా రు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపిడిఓ టి.శ్రీనివాస రావు, ఎస్‌సిసిఎల్ జిఎం డి. రాంచందరావు మణుగూరు ప్రాంతం, ఎంఈఓ డి. స్వర్ణ జ్యోతి ఎస్ఎంఎస్ లిమిడెంట్ జిఎం సివి. రెడ్డి, ఎస్ఎంఎస్ లిమిటెడ్ హెచ్ఆర్ మేనేజర్ ఎం. శ్రీ హరిరావు, ఎస్ఎంఎస్ఎల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పి ధరలకే మద్యం విక్రయించాలి



**ప్రజాపక్షం/కరకగూడెం:** ఎంఆర్‌పి ధరలకే మద్యం విక్రయించాలని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో వారు మండల అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ మద్యం షాపులు ఎంఆర్పి ధరల్లో అమ్మకుండా బెల్ట్ షాపులకు ఎక్కువ రేట్లకు మందు ఇవ్వడం వలన, ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ రేట్లకు అమ్మడం వలన ప్రజలపై అధిక భారం మోపుతున్నారని, మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, కొమరం రాంబాబు, పోగు వెంకటేశ్వర్లు, రేగా సత్యనారాయణ, కొంపల్లి చిన్న రామలింగం, పాయాం నరసింహారావు, కట్టుకోజుల వేణు, చిట్టిమల్ల ప్రవీణ్, గంధర్ల సతీష్, నిట్ట ప్రభాకర్, ఎలాగొండ శ్రీనివాస్, బంధు సతీష్, ఊకె నరేష్, పోలె బోయిన శేఖర్, రావుల సమ్మయ్య కల్లూరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియూసి ఆధ్వర్యంలో సింగరేణిలో సంబురాలు




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని జే.వి.ఆర్. ఓసి నందు ఏఐటియూసి వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య అధ్యక్షతన శుక్రవారం సంబురాలు చేసుకుని మిఠాయిలు పంచుకున్నారు. ఈ పి ఆపరేటర్‌లకు ఎటువంటి వెకెన్సీ లతో సంబంధం లేకుండా వారి టైం బాండ్ అయిపోగానే ,డిటిఓసి, సిటిఓబి ప్రమోషన్ గ్రేట్ వచ్చేటట్టుగా మేనేజ్మెంట్ ను ఒప్పించి సర్కులర్ జారీ చేసిన సందర్భంగా ఉద్యోగులందరూ ఆనందోత్సవాలతో సంబురాలు చేసుకున్నట్లు బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి నరసింహారావు , సూర్య ప్రకాష్, దమ్మలపాటి నరసింహారావు, ఉపేంద్ర చారి, బుగ్గ సుధాకర్, బాలసుబ్రహ్మణ్యం, భారోత్ శ్రీనివాస్, రాంబాబు,మురళి, రామ్మోహన్, వినయ్, వెంకటేశ్వర్లు, మహేష్, సంజీవరావు, డానియల్, మురళి, నాగేశ్వరరావు, మధు యాదవ్, రామకృష్ణ గౌడ్, రెడ్డి వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# నూరుశాతం విద్యార్థులు హాజరు కావాల్సిందే..

**-ఇంగ్లీష్‌ను ఇంప్రూమెంట్ చేయాలి**
**-పాఠశాలలను తనిఖీ చేసిన జడ్పి సీఈవో దీక్ష రైనా**





**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు నూరు శాతం ఉండాల్సిందేనని జిల్లా పరిషత్ సీఈవో దీక్ష రైనా ఆదేశించారు. మండలం లోని నేలకొండపల్లి, రాజేశ్వరపురం ఉన్నతపాఠశాలల ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేలకొండపల్లి లో ఉన్నత పాఠశాల ను పరిశీలించగా.. 530 మంది విద్యార్థులకు 404 మంది 76 శాతం మాత్రమే పాఠశాలకు హజరయ్యారు. అదే విధంగా రాజేశ్వరపురం లో 586 మంది కి 462 మంది 79 మంది హాజరయ్యారు. అలా కుదరదని నూరు శాతం హజరు అయ్యేలా చూడాలని ఆదేశించారు. వచ్చే నెలలో మరో మారు వస్తానని విద్యార్థులు అంతా హాజరు అయ్యేలా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో విద్యావిషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇంగ్లీషు లో ఉన్న సామార్థం ను స్వయంగా పరిశీలించారు. చదివించటంతో పాటు, బోర్డు పై వ్రాయించారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ను పరిశీలించారు. నాణ్యత పై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత పై రాజీ పడొద్దని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం ను మాత్రమే అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం, భవిత కేంద్రాలను తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. దివ్యాంగుల వద్ద కు వెళ్లి పలు అంశాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు అంతా హాజరు అయ్యేలా చైతన్యం కల్పించాలని సూచించారు. విద్యార్థులు ఇంగ్లీషు లో ఇంకా ఇంప్రూమెంట్ కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంగ్లీషు పదాలు, వ్రాయించటం, నేర్పించటం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

**-ఉద్యోగ హాజరుపై అవగాహన, సూచనలు**
**-విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దు**
**-ఏరియా జిఎం దుర్గం రామచందర్**



**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ఏరియాలోని ఎంవిటిసి ఆఫీస్ నందు గైర్హాజరు ఉద్యోగులకు శుక్రవారం జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సంవత్సరం జనవరి నెల నుండి ఇప్పటివరకు కనీసం 60 పనిదినాలు (మస్టర్లు) కూడా హాజరుకాని ఉద్యోగులకు ఎంపిటిసి లోని అన్నీ గనులు/ డిపార్ట్మెంట్ల నందు గైర్హాజరు అవుతున్న సుమారు 14 మంది ఉద్యోగులకు కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ చేసి అవగాహన కల్పించారు. వారు విధులకు హాజరు కాకపోవ్వడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ సింగరేణి లాంటి గొప్ప సంస్థలో ఉద్యోగం దొరకడం అదృష్టమని, చిన్న చిన్న కారణాలతో విధులకు గైర్హాజరు కావడం వల్లన వ్యక్తిగతంగా వేతనాలు కోల్పోవ్వడంతో పాటు ఉత్పత్తి పరంగా సంస్థకు నష్టం వాటిల్లడం జరుగుతుందన్నారు. మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసినప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవని, కావున ప్రతి యొక్క ఉద్యోగి తమ హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని, సింగరేణి సంస్థ కల్పిస్తున్నా సదుపాయాలు మరెక్కడా లేవని, వ్యక్తిగత పనులు, అనారోగ్య సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకోవస్తే పరిష్కరించే అవకాశం ఉందన్నారు. ఉద్యోగులు గైర్హాజరు కావడం వల్ల కుటుంబం ఆర్థికంగా చాలా నష్ట పోతుందన్నారు. ఉద్యోగులు గైర్హాజరు కాకుండా సక్రమంగా విధులకు హాజరు కావలిసినదిగా ఇప్పటికైనా ఉద్యోగులు క్రమం తప్పకుండ విధులకు హాజరు కావాలని, అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగన్నతులు పొందుతున్న వారిని ఆదర్శంగా తీసుకొని విధులకు సక్రమంగా హాజరుకావాలని, సింగరేణి సంస్థ ఉద్యోగులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. రాబోయే మూడు నెలల పాటు పర్యవేక్షిస్తామని, ప్రవర్తన మారకపోతే కంపెనీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొబడుతాయని, ఇది ఆఖరి అవకాశం అని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సూచించారు. ఈ కార్యక్రమలలో ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, గుర్తింపు సంఘం నాయకులు రాంనర్సయ్య, ప్రాతినిధ్య సంఘం నాయకులు గట్టయ్య, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, సీనియర్ పర్సనల్ అధికారులు వి.రామేశ్వర రావు, డి. నరేశ్, మేనేజ్మెంట్ ట్రైనీ( పర్సనల్) వంశీ కృష్ణ, ఎస్ చంద్ర కిరణ్ , శ్వేత, సై మౌనిక, జూనియర్ అసిస్టెంట్ కుమారి బి. శిల్ప, సంబంధిత సిబ్బంది, గైర్హాజరు అయిన ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో ఖాళీగా ఉన్న నాలుగు డబుల్ బెడ్ రూం ఇళ్లు





**ప్రజాపక్షం/కూసుమంచి:** మండల కేంద్రంలో నాలుగు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నివసించకుండా ఖాళీగా ఉన్నాయి. వివరాల్లోకి వస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో 2022 సంవత్సరంలో కూసుమంచి గ్రామంలోని నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన 36 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంచారు. వీటిలో బీసీలకు 14 ఎస్సీలకు 17 ఎస్టీలకు 2 బీసీఈ 1 ఓసీలకు 2 చొప్పున డబుల్ బెడ్ రూమ్‌లను లబ్ధిదారులకు అధికారులు పంపడం జరిగింది. ఈ డబుల్ బెడ్ రూములు లబ్ధిదారులకు పంచినప్పటి నుండి నేటి వరకు ఒక నలుగురు ఆ ఇండల్లో ఉంకుండా ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిపోయారని గ్రామంలో చర్చ జరుగుతుంది. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం కూసుమంచి గ్రామంలో పెద్ద ఎత్తున ఆందోళనలో ధర్నాలు మీటింగ్‌లు నిర్వహించిన నిరుపేదలు తమకు ఇల్లు కేటాయించాలని అర్హత కలిగిన అనేక మంది రాజకీయ నాయకులను అధికారులను వేడుకున్నప్పటికీ అర్హత ఎక్కువ మంది ఉన్నప్పటికీ ఇల్లు తక్కువగా ఉన్నందున ముందుగా 36 మందిని మాత్రమే అధికారులు రాజకీయ నాయకులు సర్దడం జరిగింది. అయినప్పటికీ ఇండ్లు పొందిన వారు(ఈనాటికి రెండు సంవత్సరాల పైబడి) ఇండ్లలో ఉండకుండా ఉండటమేమిటి వారికి ఇండ్లు అవసరం లేవా అంటూ గ్రామంలో చర్చ జరుగుతుంది. కూసుమంచి గ్రామంలో అనేక దశాబ్దాల నుండి నివసిస్తూ నిరుపేదలైన ఇల్లు లేని వారికి కిరాయి ఇళ్లలో ఉండే వారిని గుర్తించి ప్రభుత్వం కూసుమంచి డబుల్ బెడ్ రూమ్‌లో ఉండకుండా పోయిన వారిని గుర్తించి, కిరాయిలకు ఉండేవారిని, ఇల్లు లేని వారికి సదర్ ఇళ్లను కేటాయించాలని స్థానిక కూసుమంచి ప్రజలు కోరుతున్నారు.

**కూసుమంచి తహసీల్దార్ రవికుమార్ వివరణ...**

కూసుమంచి డబుల్ బెడ్ రూమ్‌ల విషయమై స్థానిక ఆర్ఐతో విచారణ చేయించి తర్వాత ఒక నిర్ణయానికి వస్తామని తెలిపారు.

# బత్తినేని ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాగులు, టీషర్టులు పంపిణీ

**పాఠశాలకు వాటర్ డిస్పెన్సరీ, సిసి కెమెరాల ఏర్పాటు**






**ప్రజాపక్షం/ఖమ్మం:** సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలంలోని తెల్లబలి పాఠశాల విద్యార్థులకు బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బ్యాగులు, టీషర్టులు, వాటర్ డిస్పెన్సరీ, సిసి కెమెరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం అందజేశారు. వీటిని డిసిసి కొల్లు సురేష్, అడిషినల్ కలెక్టర్ కొల్లు నాగలక్ష్మీ , ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఎన్ఆర్ఐ బత్తినేని సోదరులు ప్రకాష్, రాకేష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల నుంచి చదివి ఎందరో ఉన్నత శిఖరాల అధిరోహించారన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని గొప్ప గొప్ప విజయాలు సాధించాలని కోరారు. సామాజిక మాధ్యమాలను విద్యార్థులు ఎదగడానికి దోహద పడేలా మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. సామాజిక బాధ్యతతో సమాజానికి ఉపయోగపడాలని సదృద్దేశ్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసిపి కొల్లు సురేష్, అడిషినల్ కలెక్టర్ కొల్లు నాగలక్ష్మీ లు మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడిన రాకేష్, హైదరాబాద్‌లో స్థిరపడిన ప్రకాశ్, వారి తండ్రి బత్తినేని నాగప్రసాదరావులు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఖమ్మం, హైదరాబాద్‌లలో స్వాఫ్ట్వేర్ కంపెనీలను 10 మందితో స్థాపించి నేడు వేలాది మంది ఉద్యోగులకు ఉపాధి కల్పించారని కొనియాడారు. బోనకల్ మండల కేంద్రంలో ప్రతి నెల మొదటి ఆదివారం బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తున్నారని, దీంతోపాటు వాటర్‌ప్లాంట్లు, ప్రభుత్వ పాఠశాలకు ఫర్నిచర్‌లు, పుస్తకాలు, కంప్యూటర్లు అందిస్తూ పలువురి ప్రసంశలు అందుకున్నరని అన్నారు. సేవాకార్యక్రమాల్లో భాగంగా మా ప్రాంతమైన తెల్లబలి పాఠశాలకు బ్యాగులు, టీ షర్టులు, వాటర్ డిస్పెన్సరీ, సిసి కెమెరాలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బత్తినేని సోదరులు ప్రకాశ్, రాకేష్‌లకు, ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగప్రసాదరావులకు పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలు అందించడంలో వైరా లయన్స్‌క్లబ్‌కు అభినందనలు

**జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల**





**ప్రజాపక్షం/వైరా:** వైరా లయన్స్‌క్లబ్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయం అని ప్రత్యేకంగా జిల్లా లయన్స్ గవర్నర్ రేపాల మదన్మోహన్ ప్రత్యేకంగా అభినందించారు. లయన్స్‌క్లబ్ చేస్తున్న కార్యక్రమాలను పర్మినెంట్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్న వైరా లయన్స్‌క్లబ్ వైరాలోని కెవిసిఎం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మాజ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాలకు బాలికల పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ రేపాల మదన్మోహన్‌రావు ప్రారంభించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ సారధ్యంలో సహకారంతో వైరా లయన్స్‌క్లబ్ గత 18 సంవత్సరాలుగా సమాజ సేవలో అభివృద్ధికి ఎంతో తోడ్పడుతూ లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని అన్నారు. వైరా న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో జిల్లా కార్యక్రమంలో భాగంగా స్లైట్ ఫర్ కిడ్స్ విజన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వైరాలోని కొండబోలు వెంకయ్యచౌదరి మెమోరియల్ విద్యా సంస్థల్లో ఉన్న మహాత్మాజ్యోతిరావు పూలే బిసి గురుకుల బాలికల పాఠశాలకు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చొరవతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల డాక్టర్ కాపా మురళీకృష్ణతో కలిసి ప్రారంభించారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పాసంగులపాటి రాధిక అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైరా లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్‌లు పర్మినెంట్ ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ సమాజ సేవలో ముందంజలో ఉన్నారని, వారి సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఇప్పటికే వైరా లయన్స్‌క్లబ్‌కు ఇంటర్నేషనల్ మంచి గుర్తింపు లభించి ప్రశంసలను అందుకుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో సేవలు ఎలా అందించాలో పిల్లలకు సూచించారు. పట్టుదల కృషితో పనిచేస్తే సాధించలేనిది ఏమి లేదంటూ పిల్లలకు ఉద్భోదచేశారు. ప్రతి పనిలో ఇష్టంగా పనిచేస్తే దాని ఫలితాలు అమోఘంగా ఉంటాయని అన్నారు. పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఏకాగ్రతతో పనిచేస్తూ సేవలందించడమే ముఖ్య ఉద్దేశ్యమని ఆయనే సందర్భంగా పేర్కొన్నారు. యువ వికాసం ప్రోగ్రాం ద్వారా జిల్లాలో లక్ష మంది విద్యార్థులకు మోటివేషన్ ఇవ్వాలని జిల్లా గవర్నర్ లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శ్రీనివాసరావు, ఆర్‌సివో సిహెచ్.రాంబాబు, స్థానిక ఎస్సై పి.రామారావు, లగడపాటి ప్రభాకర్‌రావు, జిల్లా విజన్ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, మోటివేషన్ స్పీకర్ పూర్ణ, శశికాంత్, వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వై.బుచ్చిరామారావు, కొణిజర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొణతం శ్రీనివాసరావు, గ్రేట్ విజన్ కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు, ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్స్ తోటకూర శ్రీకాంత్, చింతలపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతను పరిష్కరించండి




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత, పోడు రైతుల సమస్యలను పరిష్కరించాలని, అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం తదితర డిమాండ్లతో శుక్రవారం సత్తుపల్లి పట్టణంలో వందలాది మందితో ఏఐయూకెఎస్ యూనియన్ ఆద్వర్యంలో ప్రదర్శన నిర్వహించి, మండల తహశీల్దార్, ఫారెస్ట్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. పట్టణంలోని నీలం రామచంద్రయ్య భవనం నుండి ఫారెస్ట్ కార్యాలయం వరకు అక్కడి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు వందలాది ప్రజలు, రైతు కూలీలు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశద్రోహ విధానాలను అవలంబిస్తూ రైతాంగ ప్రయోజనాలను విదేశీ కార్పొరేట్ శక్తులకు దేశీయ పెట్టుబడిదారులకు ధారాధాత్తం చేస్తున్నాడని, విదేశీ పత్తిని దిగుమతి చేసుకోవడానికి ఉన్న 11 శాతం సుంకాన్ని రద్దుచేసి, ఈ దేశ రైతాంగానికి ఉరిబికించాడని, రాష్ట్రంలో యూరియా కొరతను సృష్టిస్తూ రైతాంగాన్ని దివాలా తీసేటువంటి చర్యలను విరమించుకోవాలని, రాష్ట్రానికి అవసరమైన 9.91మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను వ్యవసాయ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన పత్తి, వరి రైతులకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని, ఫారెస్ట్ అధికారులు అమాయక ఆదివాసీలపై పెడుతున్న అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ భూముల్లో బోర్లను విద్యుత్తు నిర్మాణాలను చేయకుండా అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకొని ఎండిపోతున్న రైతుల పంటలను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం కల్లూరు డివిజన్ అధ్యక్షులు ఒగ్గు నాగిరెడ్డి, నడికుదురు భాస్కరరావు, బొజ్జ విశ్వనాథం, తాటి రాజు, కొర్స వెంకటేశు, దుంప రాఘవులు, మండల సభ్యులు కందిమల్ల ప్రసాదు, అలివేలు, ఉచ్చ కృష్ణవేణి, మడివి వెంకటమ్మ,భద్రం, జవాజి తోపాటు సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల తోపులాట



**ప్రజాపక్షం/కారేపల్లి:** రాష్ట్రంలో రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారు. సొసైటీ కార్యాలయాల ముందు టోకెన్ల కోసం బారులు తీరుతున్నారు. ఈ క్రమంలో తాజాగా కారేపల్లిలో యూరియా కోసం రైతులు వేల సంఖ్యలో తరలివచ్చారు. మండల కేంద్రంలోని విశాల సహకార పరపతి సంఘం కార్యాలయం, జిన్నింగ్ మిల్లు ప్రాంగణంలో యూరియా బస్తాల పంపిణీ కొరకు కూపన్లు ఇస్తున్నారనే సమాచారంతో రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కిలోమీటర్ల మేర బారులు తీరారు. కూపన్ల కోసం రైతులంతా ఒక్కసారిగా మండల వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్ చుట్టూ గుమిగూడటంతో ఏవో సొమ్మసిల్లి పడిపోయారు. ఈక్రమంలో అక్కడ తోపులాట చోటు చేసుకుంది. అప్రమత్తమైన అధికారులు ఏవోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మరో వైపు తెల్లవారుజామున నుండి యూరియా బస్తాల కోసం ఎదురుచూస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/కారేపల్లి:** పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి పరిస్థితి విషమించడంతో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండల పరిధిలోని బజ్జతండాకు చెందిన బానోతు భద్రు సింగ్(50) నాలుగు రోజుల క్రిందట పురుగుల మందు తాటి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు, గమనించిన కుటుంబ సభ్యులు ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. నాలుగు రోజులుగా వైద్యం కొనసాగుతుంది. కాగా పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం కన్నుమూసినట్లు తెలిపారు. భద్రుసింగ్‌కు భార్య జ్యోతి, కుమారుడు, కుమార్తె(వివాహిత) ఉన్నారు.

## విద్యార్థులకు ఏకాగ్రతను పెంపొందించమే లక్ష్యం




**ప్రజాపక్షం/ములకలపల్లి:** విద్యార్థులలో ఏకాగ్రతను పెంపొందించమే లక్ష్యంగా హెల్ప్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కొత్తగూడెం జిల్లా హార్ట్‌ఫుల్‌నెస్ ట్రైనర్ పాలె మాధురి అన్నారు. శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థులు, అధ్యాపకులతో ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కళాశాలలో హెల్ప్ కార్యక్రమం ద్వారా యోగా, ధ్యానం తరగతులను నిర్వహించి, ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువులపై దృష్టి కేంద్రీకరించడం, ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడం, అనవసరపు ఆలోచనలను దూరం చేసుకోవటం వంటివి, ధ్యానం, యోగా ద్వారా పెంపొందించుకోవలసిందిగా సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ కల్పన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్‌కే అతహర్ అలీ, తెలుగు అధ్యాపకురాలు సిహెచ్ రాజేశ్వరి, స్టూడెంట్స్ కౌన్సిలర్ పి రామకృష్ణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలన



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని కిష్టారం ప్రభుత్వ పాఠశాలలో నిర్మాణం జరుగుతున్న ఆడిటోరియం, పాఠశాల క్లాస్ రూం నిర్మాణ పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం కిష్టారం ప్రభుత్వ బీసీ హాస్టల్ లో మధ్యాహ భోజనం ను పరిశీలించారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విదంగా డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదన్నారు. ప్రభుత్వ పాఠశాలలు తెరిచిన వెంటనే పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కిష్టారం కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, రవి కుమార్, కిష్టారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవీ కన్యకా పరమేశ్వరికి విశేష పూజలు

**ప్రజాపక్షం/పాల్వంచ :** స్థానిక బొల్లోరిగూడెంలో గల శ్రీ లలితా కామేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. భక్తులు వాసవీ మాతా పారాయణం చేశారు. ఒడిబియ్యం సమర్పించారు. వేద పండితులు సాయి చైతన్య శర్మచే అష్టోత్తర శతనామార్చన, కుంకుమ పూజలు తదితర ప్రత్యేక పూజలు అత్యంత వైభవోపేతంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో కంటాల జగదీష్ భారతి, గుబ్బదుర్గ, ఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, పసుమర్తి నిర్మల, పాలకుర్తి సుమలత, చిదిరాల స్రవంతి, వంకధార ఇందిర, వారణాసి ధనలక్ష్మి, గర్రె కళ్యాణి, కంటాల జ్యోతి, రాయపూడి విశ్వాంభరి, అయిత ఝాన్సిలక్ష్మి, జ్ఞాన ప్రసూన, కొప్పరపు నాగేశ్వరి, రేపాక అనూరాధ, శివాందుల ఉమా, పసుమర్తి పద్మజ, నల్లమల్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాలి

**-ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే**
**-కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని**
**-రూ.4.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** పెదవిద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెరుగుపడాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.3.92కోట్ల టిజిబిఐఈ నిధులతో నిర్మించనున్న నూతన భవనాల సముదాయానికి, రూ.58లక్షల వ్యయంతో చేపట్టనునన్న మరమ్మత్తు పనులకు శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సకల సౌకర్యాలు కల్పించయేందుకు కృషి చేస్తున్నానని, ప్రైవేటుకు ధీటుగా పేద విద్యార్థులకు విద్యనందించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. అసౌకర్యాల వల్ల పెదవిద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులను అధిగమించాల్సి అవసరం ఉందని, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల వేలాదిమంది



విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది సమాజానికి అందించిందని, ఉన్నత హోదాలో ఈ కళాశాల చదివిన విద్యార్థులు ఉన్నారని, ఎలాంటి విద్యాసంస్థను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సుజాతనగర్లో జూనియర్ కళాశాలను మంజూరు చేయించడం జరిగిందని, మైనార్టీ రెసిడెంటిల్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాల, రామచంద్ర డిగ్రీ కళాశాల, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ పాఠశాలల్లో ఎప్పటికి అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, ఆర్డీవో మధు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ కత్తి రమేష్, ఈఈ కె బుగ్గయ్య, డీఈ నాగేశ్వరాచారి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ పుల్లయ్య, పంచాయతిరాజ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ పల్లెలో పచ్చటి వాతావరణం ఉండాలి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రతీ పల్లెలో కూడ పచ్చటి వాతావరణంతో కళకళాలాడాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని అమ్మగూడెం లో శుక్రవారం అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు. మెక్కలకు స్వయంగా నీటిని అందించారు. మొక్కల పెంపకం పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చేందుకు బాధ్యత గా పని చేయాలని సూచించారు. రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. మొక్కల పెంపకం పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పచ్చటి తివాచీ పరిచినట్లు గా ప్రతీ రహదారి కి ఇరువైపులా మొక్కలు పెంచాలని సూచించారు. నాటిన ప్రతీ మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని అన్నారు. చెట్ల వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్నా



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఏజెన్సీ కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం కార్మికుల జిల్లా కన్వీనర్ ఏఐటీయూసీ నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ కల్లూరు మండలంలో డిసెంబర్ నుంచి సెప్టెంబర్ నెల వరకు 50 లక్షల వరకు బిల్లులు వేతనాలు పెండింగ్ ఉందని వెంటనే అందించాలని లేనిచో దసరా సెలవులు తర్వాత కోడిగుడ్డు బంద్ చేస్తామని పేర్కొన్నారు. ప్రతి నెలా వేతనాలు ఐదో తేదీలోపు చెల్లించాలని బీమా సౌకర్యం, ఏకరూప దుస్తులు అందించాలని అదేవిధంగా పాఠశాల స్వీపర్లకు నేరుగా ఖాతాలలో జమ చేయాలనికోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు, మధ్యాహ్నం భోజన కార్మికులు సత్యవతి, వెంకటలక్ష్మి , రమాదేవి, అప్పమ్మ ,రేణుక అలివేలు, పాఠశాల స్వీపర్ల సంఘం మలేఖ, స్వరూప, మల్లయ్య, పిచ్చయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సెలవు కోసం ఏఐటియుసి కార్మికుల వినతి

**ప్రజాపక్షం/వైరాః** మున్సిపాల్ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రేస్(ఏఐటియుసి) ముందు భాగాన ఉండి పోరాటం చేస్తున్న విషయం తమరికి విధితమే. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపాల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధంగా పోరాటాలు నిర్వహిస్తుంది. నిరుద్యోగంతో తిరుగుతున్న యువతని కొత్త రిక్రూట్మెంట్ పేరుతో ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ఉన్న వాళ్లతోనే వెట్టిచాకిరి చేయించుకునేందుకు 10 గంటలు పని విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యరేతిక విధానాలను ఎండగట్టడానికి భవిష్యత్తు పోరాటాల రూపకల్పనకు, నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి 20 సెప్టెంబర్ ఉదయం 10 గంటల నుండి తెలంగాణ రాష్ట్ర మున్సిపాల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఖమ్మం జిల్లా మూడో మహాసభలను నిర్వహిస్తున్నారు. ఈ మహాసభలకు ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల నుండి, ఖమ్మం



మున్సిపాల్ కార్పొరేషన్ నుండి కార్మికులు హాజరుకానున్నారు. వైరా మున్సిపాలిటీ నుండి కూడా కార్మికులమైన మేము ఈ మహాసభలకు హాజరవుతారని తమరకు తెలియజేస్తున్నాము. శనివారం ఒక పూట మాకు వేతనంతో కూడిన సెవలను మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శితో కలిసి ఏఐటియుసి కార్మికులు మున్సిపాల్ కమీషనర్కు వినతిపత్రం అందించారు.

# నేడు మున్సిపల్ ఎంప్లాయిూస్ యూనియన్ జిల్లా మహాసభ

**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా మూడవ మహాసభలు ఖమ్మంలోని అంబేద్కర్ భవన్లో జరగనున్నట్లు ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ మహాసభకు ముఖ్య అతిథిగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్రెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు శింగు నర్సింహారావు, బిజి క్లైమెంట్, రావి శివరామకృష్ణ తదితరులు హాజరుకానున్నారని వారు తెలిపారు. జిల్లా నలుమూలల నుండి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్కు ప్రాతినిథ్యం వహిస్తూ 350 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు లక్ష్మి నారాయణ, రామాంజనేయులు తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం/చింతకాని :** మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం సమీపంలోని మున్నేటి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ను లచ్చగూడెం సమీపంలో పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. దానిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరెందర్ తెలిపారు.
నోట్ ఫోటోలు రెండూ వాడగలరు యాడ్ ఆబ్లికేషన్ ఉంది

# చింతకాని తహసీల్దార్గా బాబ్జి ప్రసాద్

**ప్రజాపక్షం/చింతకాని :** చింతకాని నూతన తహసీల్దార్గా బాబ్జి ప్రసాద్ శుక్రవారం భాధ్యతలు చేపట్టారు.ఆయన ఇప్పటి వరకు కల్లూరు నయాబ్ తహసీల్దార్గా పనిచేశారు. ఆయన్ను బదిలీపై బోనకల్ నయాబ్ తహసీల్దార్గా నియమించి చింతకాని తహసీల్దార్గా పూర్తి అదనపు భాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. చింతకాని తహసీల్దార్గా పనిచేసిన కరుణాకర్ రెడ్డిని తల్లాడకు బదిలీ చేశారు. ఈ సందర్బంగా నూతన తహసీల్దార్ను బారాస నాయకులు గురిజాల హనుమంతరావు, బొడ్డు వెంకటరామారావు, మంకెన రమేష్, గడ్డం శ్రీను, పొనుగోటి రత్నాకర్, పిన్నెల్లి శ్రీను, ఏడుకొండలు, జానిమియా తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

**ప్రజాపక్షం/వైరాః** వైరా మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని వైరా మున్సిపాల్ కమీషనర్ గురులింగం అన్నారు. శుక్రవారం వైరా మున్సిపాలిటీలో డివైడర్స్ ప్రక్కన జరుగుతున్న శుభ్రత కార్యక్రమాల్లో భాగంగా శానిటేషన్ అధికారి వీరన్నతో కలిసి కమీషనర్ గురులింగం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ల వెంబడి, డివెండర్ల ప్రక్కన మట్టి ఉండవద్దని, అదేవిధంగా ఎక్కడా కూడా పారిశుద్ధ్యం సమస్యలు తలెత్తకుండా చూడాలని పారిశుద్ధ్యం సమస్య లేకుండా ఉంటే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రావదని ఆరోగ్య సమస్యలు కూడా రావని ఆయన తెలిపారు. నిత్యం ప్రతి రోజు ఏదో ఒక వార్డులో పారిశుద్ధ్య పనులు జరిగే విధానాన్ని చెప్పకుండానే వచ్చిన పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా విధి నిర్వహణలో ఎవరైనా విధులకు రాకుండా ఉదయం వచ్చి తర్వాత కనపడకుండా ఉండటం జరిగితే అలాంటి వారిపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమీషనర్ గురులింగం తెలిపారు.



# మానవత్వం చాటిన ద్వారకానగర్ యూత్

**ప్రజాపక్షం/వైరాః** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో నివసిస్తున్న శాంతమ్మ అనే వృద్ధురాలికి శుక్రవారం మూడుముంతల సైదులు(అగ్ని) ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, బియ్యం, కూరగాయలు, పండ్లు తదితర నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాల పుల్లారావు, తోటకూర వీరబాబుయాదవ్, మూడుముంతల అనిల్, చీమల రాకేష్, మూడుముంతల వినయ్, సంపసాల శ్రీను, మూడుముంతల విక్రాంత్, దొంతబోయిన సన్నీ, తంగెళ్ల మురళి, మూడుముంతల అజయ్, గొలుసు అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్సిసి జిల్లాస్థాయి ఫైరింగ్ పోటీల్లో న్యూలిటిల్ ఫ్లవర్కు ప్రథమ బహుమతి

**ప్రజాపక్షం/వైరాః** ఎన్సిసి ఆధ్వర్యంలో మణుగూరు క్యాడెట్ సి8టిజిటిడబ్యూఆర్డిసి 11(టి) బెటాలియన్ మణుగూరు కేంద్రంగా ఎన్సిసి నిర్వహించిన జిల్లాస్థాయి ఫైరింగ్ పోటీల్లో న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థి వేమిరెడ్డి జైపాల్ రెడ్డి గన్ ఫైరింగ్లో ఫస్ట్ ప్రైజ్ హానర్ విత్ గోల్డ్మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్ రావు, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ విద్యార్థినిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్రావు మాట్లాడుతూ పాఠశాలకు ఎన్సిసి అనుమతిని తీసుకొని ప్రణాళికాబద్ధంగా శిక్షణను నిర్వహిస్తూ అనతికాలంలోనే పాఠశాలలో నాలుగు జిల్లాల పరిధిలో క్యాంపును నిర్వహించి జిల్లా స్థాయిలో గొప్ప ఆదరణను సొంతం చేసుకొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం జరిగింది. ఈ ప్రోత్సాహంతో ఇటువంటి పతకాలు సాధించడమే కాకుండా దేశాసేవలో పాల్గొనాలని ఎన్సిసి క్యాడెట్ను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏవో నర్సింహారావు, ఎన్సిసి ట్రైనర్ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు

- వసతి గృహాలు, గురుకులాల్లో లోపించిన పారిశుధ్యం
-విష జ్వరాలు ప్రబలకుండా చూడండి
-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనను ప్రభుత్వాలు విస్మరించాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ వసతి గృహాలు, గురుకులాల్లో పారిశుధ్య లోపంతో విద్యార్థులు విష జ్వరాల బారిన పడుతున్నారని ఆరోపించారు. అధికారులు దృష్టి సారించి పారిశుధ్య లోపం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వసతి గృహాలు, గురుకులాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పలు చోట్ల మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివ, వంశీ, మనోజ్, చైతన్య పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి : ఆర్‌డిఓ

**ప్రజాపక్షం/చింతకాని :** ఇసుక అక్రమ రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని ఖమ్మం ఆర్డీవో జి నర్సింహారావు హెచ్చరించారు. ఇటీవల వివాదస్పదంగా మారిన చింతకాని మండలం చిన్నమండవ ఇసుక రేవును ఖమ్మం ఆర్డీవో జి నర్సింహారావు శుక్రవారం సందర్శించారు. ఇసుక అక్రమ వసూళ్లపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గత రెండు రోజుల క్రితం మండల పర్యటనకు వచ్చిన సందర్భంగా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి స్థానిక తహసీల్దార్, ఎస్సైని బదిలీ చేయించిన విషయం విదితమే. ఇసుక ట్రాక్టర్ల వద్ద అక్రమంగా వెయ్యి రూపాయలు వసూలు చేసిన నలుగురు వ్యక్తులపై గురువారం రాత్రి కేసు నమోదైంది. దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఆర్డీవో వైరా సీఐ సాగర్, చింతకాని , ముదిగొండ తహసీల్దార్లు బాబ్జిప్రసాద్, సునిత ఎలిజిబెత్‌లు మున్నేటిలోని ఇసుక ప్రాంతంతో పాటు వివాదంగా మారిన లంకను పరిశీలించారు. రెవెన్యూ ల్యాండ్ అండ్ సర్వే అధికారులతో కలిసి సంయుక్త సర్వే నిర్ణయించి హద్దులు నిర్ణయించాలని అధికారులను ఆర్డీవో ఆదేశించారు.అనంతరం చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, జీపీవో, ఐకెపి అధికారులు మహిళలతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి కూపన్ల ద్వారానే ఇసుక రవాణా అయ్యే విధంగా ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టాలన్నారు.సాయంత్రం 6 గంటల తర్వాత ఇసుక రవాణా నిలిపివేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను నివారించేందుకు నిరంతరం పోలీస్ గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు.ఇసుక రవాణాకు సంబంధించి అక్రమ వసూళ్లకు పాల్పడినా, అక్రమ ఇసుక రవాణా చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైరా సీఐ సాగర్, తహసీల్దార్లు బాబ్జిప్రసాద్, సునిత ఎలిజిబెత్, పంచాయతీ ,రెవెన్యూ , ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.



# 22న ఛలో ఎస్‌పిడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/కారేపల్లి :** కేజీబీవీ వర్కర్లకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్స్ చేస్తూ సెప్టెంబర్ 22న ఛలో ఎస్‌పిడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఓ ఝాన్సీ సౌజన్య, టీయుసిఐ జిలలా సహాయ కార్యదర్శి అశోక్‌లు అన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రగతి శీల కస్తూర్బా గాంధీ విద్యాలయాల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లంచ్ బ్రేక్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. టియుసిఐ ఆధ్వర్యంలో కారేపల్లి మండలం కేంద్రంలో గల కేజీబీవీ దగ్గర కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా వర్కర్లను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పని భారం తగ్గించాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పోస్టులు భార్తీ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వర్కర్లకి నైట్ డ్యూటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమాల ద్వారా మాత్రమే తమ జీవితాలను వెలుగు చేసుకుంటామని, ఈ వెలుగులోనే సెప్టెంబర్ 22న ఛలో ఎస్‌పిడి కార్యక్రమానికి జిల్లాలో పని చేస్తున్న వర్కర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయపద్రం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు సక్రు, సిబ్బంది సుధారాణి, విజయలక్ష్మి , చంద్రమ్మ, కమలి, మరియమ్మ, సుజాత, తిరుపమ్మ, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు సరైనవి కావు

టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి

**ప్రజాపక్షం/ఏన్కూరు :** ముందస్తు అరెస్టులు సరైనవి కావని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి ఎస్ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ముట్టడించడానికి వెళ్తున్న ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గత సంవత్సర కాలంగా అనేక ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని, పది రోజుల క్రితం ప్రభుత్వానికి నోటీస్ ఇచ్చి పోరాటానికి పూనుకున్నామని, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న సందర్భంలో అనివార్యంగా ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇచ్చామని తెలియజేశారు. ముట్టడి కార్యక్రమానికి హైదరాబాద్ బయలుదేరిన ఉపాధ్యాయులను ఎక్కడికక్కడ జిల్లా వ్యాప్తంగా ఇండ్ల వద్ద అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అప్రజాస్వామిక చర్యలు మానుకొని, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని,నిరసన ఇంకా తీవ్ర రూపం దాల్చుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కల్లూరు, ఎర్రుపాలెం, వేంసూరు, ఏన్కూరు, చింతకాని ఇలా జిల్లా వ్యాప్తంగా యుటిఎఫ్ నాయకులను అరెస్టు చేయటం ,వికలాంగులని కూడా చూడకుండా ఏన్కూరు పోలీస్ స్టేషన్ లో మండల ఉపాధ్యక్షులు శ్రీదేవిని నిర్బంధించడాన్ని, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి.రాంచంద్, మూడ్ పుల్లయ్య, ఉపాధ్యక్షులు జె.పుల్లయ్య ల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. కమీషనరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యకర్తలకు ఉద్యమాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.రాందాస్, బి.మంగీలాల్, డి.శ్రీనివాస్, జె.గోపి, రవి, బి.రఘురాం, బి.తులసీదాస్, బి.కిషోర్ సింగ్, షేక్.ఆసీబ్ మియా, జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన అనూష



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి తహసీల్దార్‌గా విధులను నిర్వహిస్తున్న శ్రీనివాస్ యాదవ్ బదిలీపై వెళ్లారు. కాగా నూతన తహసీల్దార్‌గా సిహెచ్ అనూష బాధ్యతలను చేపట్టారు. ఈసందర్భంగా తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పుష్ప గుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని భూ సమస్యలు కానీ, రేషన్ కార్డ్ సమస్యలు కానీ ఏమైనా ఉంటే నేరుగా సంప్రదించవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# వాలీబాల్, ఖోఖో జిల్లాస్థాయి పోటీలకు ముగ్గురి ఎంపిక



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** చంద్రుగొండ సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి వాలీబాల్ ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి వాలీబాల్ కోకో కబడ్డీ పోటీలు నిర్వహించగా పాఠశాలకు చెందిన యెన్ మనీష్, జగన్, పి హర్షత్తులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ లత తెలియజేశారు. ఈసందర్భంగా ఆమె విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల పిఈటీ షాహిద్ ఆఫ్రిది, తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలుజారి పడ్డ డాక్టర్

-తీవ్ర గాయాలతో ఖమ్మం తరలింపు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రమాదవశాత్తు కాలు జారి పడటంతో వైద్యాధికారికి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్లో పని చేస్తున్న వైద్యాధికారి రాగసుధ శుక్రవారం విధులలో భాగంగా హస్పిటల్ ఆవరణలో నడుస్తుండుగా ప్రమాదవశాత్తు జారి పడటంతో కాలు విరిగింది. దీంతో స్థానిక వైద్యులు ప్రథమ చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. హాస్పిటల్ ఆవరణం బురదమయంగా మారటంతో బురద లో కాలు జారిపడినట్లు తెలుస్తుంది.

# పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు





**ప్రజాపక్షం/ఏన్కూరు :** స్థానిక కస్తూరిబా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దసరా సెలవులు సందర్భంగా ముందస్తుగా బతుకమ్మ పండుగ నిర్వహించడం జరిగిందని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరు కలిసి రకరకాల పూలు, తంగేడి ఆకులతో బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో బతుకమ్మలను పెట్టి ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పడుతూ, ఆటలాడుతూ సరదాగా గడిపారు. బతుకమ్మ సంబరాలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం బతుకమ్మలను స్థానిక చెరువులో సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సొసైటీ సీఈఓకు ఘనంగా వీడ్కోలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** గంగారం పిఏసిఎస్ సొసైటీ సీఈఓ గా 37 సంవత్సరాలు సేవలందించిన చీపు వీరస్వామికి అక్కడి రైతులు, సూపర్ స్టార్ కృష్ణ మహేష్ ఫాన్స్ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఇటీవల జరిగిన బదిలీల్లో వీరస్వామి సత్తుపల్లి సొసైటీకి వెళ్లనుండటంతో శుక్రవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో ఆయనకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రైతుల్లో ఒకడిగా వీరస్వామి అందించిన సేవలను కొనియాడారు. ఆయన మరింత ఉన్నత పదవులను అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ కృష్ణ మహేష్ ఫాన్స్ డివిజన్ అధ్యక్షులు కోటమర్తి వెంకటేశ్వర రావు, చల్లారి సత్యనారాయణ, బండారి మారేశ్వర రావు, ఊకే కన్నారావు, గంద్ర లోకేష్ రెడ్డి, మందపాటి నర్సారెడ్డి, మందపాటి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.